# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

# ముఖ్యమంత్రికి ఉత్తరాలు




## యుటియఫ్ ఉద్యమంలో పాల్గొనండి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై మరోసారి రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి పూనుకొన్నది. ఇటీవలి కాలంలో యుటియఫ్ చేసిన నిరంతర పోరాటాల ఫలితంగా అప్రెంటిస్ సర్వీస్‌కి నోషనల్ ఇంక్రిమెంట్లు, స్పెషల్ విద్యావాలంటీర్ సర్వీస్ మరియు అన్‌ట్రైన్డ్ సర్వీస్‌కి నోషనల్ ఇంక్రిమెంట్లు, అప్రెంటిస్ మరియు స్పెషల్ విద్యావాలంటీర్ సర్వీస్‌ని పెన్షన్‌కి అర్హతగల సర్వీస్‌గా పరిగణించటం, మున్సిపల్ టీచర్లలో అప్రెంటిస్ సర్వీస్‌గలవారికి నోషనల్ ఇంక్రిమెంట్స్, స్పెషల్ విద్యావాలంటీర్ సర్వీస్‌కి జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జిపిఎఫ్) అనుమతించటం, గిరిజన, మున్సిపల్ హైస్కూళ్లకు పోస్టులు మంజూరు చేయటం, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ విడుదల తదితర సమస్యలు పరిష్కారం అయినవి. అయినా మరికొన్ని ముఖ్యమైన సమస్యలు అపరిష్కృతంగానే వున్నాయి. వాటి పరిష్కారం కోసం యుటియఫ్ నాయకత్వం, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పదే పదే ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులతో ప్రాతినిధ్యాలు చేయటం జరుగుతూనే వున్నది. ప్రతిసారీ పరిష్కరిస్తామంటూ హామీలు యిస్తూనే వున్నారు. కానీ కాలం గడుస్తున్నా జీ.ఓ.లు రావటం లేదు. ఉపాధ్యాయుల్లో అసంతృప్తి, ఆవేదన పెరిగిపోతున్నది. అందువలన మరోసారి ప్రభుత్వం పైన వత్తిడి తేవటానికి ఉపాధ్యాయులు అందరూ ఉద్యమించాలని యుటియఫ్ కోరుతున్నది.

ప్రతి ఉపాధ్యాయుడు తన సమస్యలు పరిష్కరించాలని స్వయంగా ముఖ్యమంత్రికి ఉత్తరం వ్రాయాలి. ముఖ్యమైన సమస్యలు పేర్కొంటున్నాము. వాటిలో ఏ సమస్యలు తక్షణం పరిష్కారం కావాలని మీరు కోరుతున్నారో వాటి వరకు పోస్ట్ కార్డుపైన వ్రాసి సంతకం చేసి, మీ పేరు, హోదా, పాఠశాల చిరునామా వ్రాసి పోస్ట్ చేయాలి. ఉత్తరాన్ని పంపాల్సిన చిరునామా "గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి, ఆంధ్రప్రదేశ ప్రభుత్వం, సచివాలయం, హైదరాబాద్" అని వ్రాయాలి.

**ముఖ్యమైన సమస్యలు**

1. డిఎస్‌సి 2008 ఉపాధ్యాయుల అప్రెంటిస్ సర్వీస్‌కి టైమ్ స్కేల్‌లోని ప్రారంభ వేతనం చెల్లించాలి.
2. నెలకి ₹ 398లతో పనిచేసిన స్పెషల్ టీచర్ సర్వీస్‌కి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
3. యాక్ట్ 37/2005 సవరించి ఎయిడెడ్ టీచర్ల అన్‌ఎయిడెడ్ సర్వీస్‌కి రక్షణ కల్పించాలి.
4. పండిట్, పిఇటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలి.
5. యాక్ట్ 1/2005 రద్దు చేసి అప్‌గ్రేడెడ్ పండితుల జీతాలకు రక్షణ కల్పించాలి.
6. గిరిజన పాఠశాలల్లోని అప్రెంటిస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
7. ఎయిడెడ్ స్కూల్స్‌లోని అప్రెంటిస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
8. మున్సిపల్ టీచర్లకు సర్వీస్ రూల్స్ ప్రకటించాలి.
9. గిరిజన పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇవ్వాలి.
10. ఎయిడెడ్ స్కూళ్లలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి, ప్రమోషన్‌లు ఇవ్వాలి.
11. విజయవాడ, విశాఖ కార్పొరేషన్ ఉపాధ్యాయుల జీతాలు 010 పద్దుతో చెల్లించాలి.
12. ఎంఇఓ, డిప్యూటీ ఇఓ, జెఎల్, డైట్ లెక్చరర్ పోస్టులకు ప్రమోషన్‌లు ఇవ్వాలి.
13. మహిళా టీచర్లకు చైల్డ్‌కేర్ లీవ్ (2సం॥లు) మంజూరు చేయాలి.
14. 1991-1995 మధ్య అపాయింట్ అయిన స్పెషల్ టీచర్ల సర్వీస్‌కి జి.ఓ.119 వర్తింప చేయాలి.
15. మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ పథకాన్ని వర్తింప చేయాలి.
16. మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలపై ప్రీ ఆడిట్ తొలగించాలి.
17. హైస్కూళ్ళలో బోధనేతర సిబ్బందిని నియమించాలి.

**"ముఖ్యమంత్రికి ఉపాధ్యాయుల ఉత్తరాలు"** ఉద్యమం ఈ నెల 15 నుండి 30 వరకు జరుగుతుంది. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రతిరోజు సచివాలయానికి చేరే ఉత్తరాలు గురించి ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తాము. అయినా సమస్యలు పరిష్కారం కాకపోతే తదుపరి పోరాట కార్యక్రమాన్ని డిసెంబర్ మొదటి వారంలో ప్రకటించటం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

ఉద్యమాభివందనములతో ....

హైదరాబాద్ **ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్**

తేది. 12.11.2011 ..................... జిల్లా కమిటీ